ఇఫ్తార్ విందులో..

సరూర్‌నగర్ డివిజన్ కృష్ణానగర్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు బేర బాలకిషన్, ఆకుల అరవింద్, పట్నం రినేశ్ రెడ్డి

- ఆర్కేపురం, మార్చి 13

మత్స్యకారుల సంఘం అధ్యక్షుడిగా ఉదయ్

కందుకూరు, మార్చి 13 : కందుకూరు గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల ఉదయ్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి ఖదీర్ తెలిపారు. గ్రామంలో బుధవారం మత్స్యకారుల సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి తీర్మానించారు. మత్స్యకారుల అధికారి ఖదీర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉదయ్ ముదిరాజ్‌తో పాటు కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. ఉపాధ్యక్షుడు ఎడ్ల లింగమయ్య, కార్యదర్శిగా ఎడ్ల శ్రీనివాస, డైరెక్టర్లుగా ఎడ్ల నర్సింహ, బాషయోని వెంకటయ్య, ఎడ్ల రవీందర్, ఎడ్ల కృష్ణ, మీగడి లక్ష్మయ్య ఎంపికైనట్లు ఆయన ప్రకటించారు.

అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలకం

వనస్థలిపురం, మార్చి 13 : అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాలు పాత్ర కీలకమని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం సౌత్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్న నేపథ్యంలో నూతన కార్యవర్గం బుధవారం కార్పొరేటర్‌ను కలిశారు. కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పావని, ప్రకాశ్, రాంప్రసాద్, ఎస్.ఎస్.రెడ్డి, శ్రీకృష్ణ, హనుమంతరావు, సుమతి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం

ఎల్బీనగర్, మార్చి 13 : కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ కమర్షియల్ ట్యాక్స్ కాలనీ రోడ్ నం.3 లోని డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. కొన్నేండ్లుగా మురుగు సమస్యలు ఉన్నట్లుగా తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంలో కాలనీవాసుల సహకారంతో సంబంధిత జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసి పనులు జరిగేలా చొరవ తీసుకున్నానని ఆయన తెలిపారు. 'నమస్తే దినపత్రిక' లో వార్తాకథనంతో పాటుగా తాము అధికారులతో సమస్యను వివరించడంతో పనులకు మోక్షం కలుగబోతోందన్నారు. ఈ పనుల కోసం డ్రైనేజీ పైపులు కాలనీలో డంప్ చేశారని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

కార్పొరేటర్ సుజాతను కలిసిన హస్తినాపురం సౌత్ సంక్షేమ సంఘం నాయకులు

పారిశుధ్య కార్మికుల పనివేళలు మార్చాలి



హయత్‌నగర్ డీసీ యాదయ్యకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఎల్బీనగర్, మార్చి 13 : ఎండాకాలం నేపథ్యంలో పారిశుధ్య కార్మికులకు వడదెబ్బ తగులకుండా పనివేళలను మార్చాలని సీఐటీయూ నాయకులు కోరారు. బుధవారం సీఐటీయూ నాయకులు హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్యతో పాటుగా ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల ఉప కమిషనర్లకు వినతిపత్రం సమర్పించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, జీహెచ్ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అలేటి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పారిశుధ్య కార్మికులతో కలిసి అధికారులకు విన్నవించారు. వారు మాట్లాడుతూ.. పదిరోజులుగా ఉష్ణోగ్రతలు 36 సెంటీగ్రేడ్‌కుపైనే ఉంటున్నాయని, అందుకోసం కార్మికులకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపు సమయాలను పనివేళలుగా మార్చాలని కోరారు.

సోషల్ మీడియాలో వీడియో వైరల్..

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేటర్ మమత

బడంగ్‌పేట్, మార్చి 13 : రెండు రోజుల క్రితం మీర్‌పేట్ కార్పొరేటర్ బీఆర్ఎస్ మేయర్ దుర్గ దీపులాల్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో నమ్మించి మోసం చేశారని బీజేపీ నుంచి మేయర్ అభ్యర్థిగా భావించిన నీల రవినాయక్ తన వాట్సాప్ స్టేటస్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ వీడియోలు పెట్టడం చర్చనీయంగా మారింది. తమ వీడియోలు వాట్సాప్‌లో పెట్టడంపై బీఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు, నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మీర్‌పేట్ పీఎస్‌లో రవినాయక్‌పై ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ మమత, మరో ఇద్దరు కార్పొరేటర్లపై వీడియో క్రియేట్ చేసి వాట్సాప్ గ్రూపుల్లో సెండ్ చేస్తున్నారని తమ పరువునకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

మొల్లమాంబ అభ్యుదయ వాది

కందుకూరు. మార్చి 13 : మొల్లమాంబ అభ్యుదయ వాది అని శాలివాహన సంఘం నాయకులు జాపాల సుధాకర్ అన్నారు. ఆమె జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని మొల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుధాకర్ మాట్లాడుతూ.. అభ్యుదయ భావాలు కలిగిన మాతృమూర్తి మొల్లమాంబ అని కొనియాడారు. శాలివాహనులు అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. మండలాధ్యక్షుడు బొడ్డుపల్లి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గం అధ్యక్షుడు ఎగిరిశెట్టి బాలయ్య, జంగయ్య, రమేశ్, రాజు, ఈశ్వర్, శివ, లింగం, ఎగిరివెట్టి నరేశ్, శంకర్, సుదర్శన్, కృష్ణయ్య, రాజు, ఆంజనేయులు, అంజయ్య పాల్గొన్నారు.

మొల్లమాంబ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శాలివాహన సంఘం నాయకులు

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ మహిళలను ఆకట్టుకుంటున్నదని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు. ఎగ్జిబిషన్ మరో వారం రోజుల పాటు ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నో, బనారస్ శారీస్, లేడీ ఫ్యాన్సీటాప్స్, వన్‌గ్రాం గోల్డ్ జ్యువెలరీ, కొండపల్లి బొమ్మలు ప్రదర్శనలో ఉన్నాయన్నారు.

వంద శాతం ఆస్తిపన్ను వసూలే లక్ష్యం..

బోడుప్పల్, మార్చి 13 : వందశాతం ఆస్తిపన్ను వసూలే లక్ష్యంగా కృషి చేస్తున్నామని బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామలింగం అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సమీక్ష సమావేశంలో ఆస్తిపన్ను వసూలుపై ఆయన చర్చించారు. పన్ను వసూలులో నిర్లక్ష్యం వహించే బిల్ కలెక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 31లోపు పన్ను చెల్లించని గృహ, వాణిజ్య సముదాయాలకు మున్సిపల్ చట్టం ప్రకారం మౌలిక వసతులను నిలిపివేస్తామని ఆయన పేర్కొన్నారు.

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి దృష్టి సారిస్తున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. డివిజన్ల వ్యాప్తంగా విస్తృతంగా పాదయాత్రలు చేపడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. బుధవారం గోల్నాక డివిజన్ మారుతీనగర్‌లో పలు శాఖల అధికారులతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఎమ్మెల్యేతో జీహెచ్ఎంసీ అధికారి తిరుపతి, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

- గోల్నాక, మార్చి 13

మెగాసిటీ నవకళా వేదిక, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో బుధవారం రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో మహిళా ఎక్సలెన్సీ అవార్డులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు విచ్చేసి వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలకు ఉమెన్స్ ఎక్సలెన్సీ అవార్డులు ప్రదానం చేశారు. డాక్టర్ ప్రతీభాలక్ష్మి, డా.శోభాదేవి, అడ్వకేట్ డిఎల్ పాండు అవార్డులు అందుకున్నారు. నిర్వాహకుడు మల్లికార్జున్‌రావు ఉన్నారు.

- రవీంద్రభారతి, మార్చి13

అశోక్ దీక్ష భగ్నం..

అర్ధరాత్రి ఉస్మానియాకు తరలింపు

ఎల్బీనగర్, మార్చి 13 : తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తూ దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ అకాడమీ డైరెక్టర్ అశోక్ అతని బృందం దీక్షలను మంగళవారం అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. చైతన్యపురిలోని తన నివాసంలో ఆమరణ దీక్ష చేస్తున్న విషయం విధితమే. కాగా పోలీసులు దీక్షను భగ్నం చేస్తూ అశోక్ అనుచరులను ఉస్మానియా దవాఖానకు తరలించారు.

సామాన్యులకు అందుబాటులో..

డిజిటల్ విప్లవాన్ని సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి జీఎస్ఐ సమీపంలోని మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులో బుధవారం ఉదయం కార్పొరేటర్ చింతల అరుణ ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. - మన్సూరాబాద్, మార్చి 13

'రౌడీషీటర్లపై నిఘా ఉంటుంది'

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య

మన్సూరాబాద్, మార్చి 13 : పార్లమెంటు ఎన్నికలు సమీస్తున్న తరుణంలో ఎల్బీనగర్ పరిధిలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఎల్బీనగర్ పీఎస్ పరిధిలోని రౌడీ షీటర్లను బుధవారం స్టేషన్‌కు పిలిపించి ఏసీపీ కృష్ణయ్య ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, గొడవలకు దిగినా.. బెదిరింపులకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. రౌడీషీటర్లపై నిత్యం నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ సీఐ ఎల్. రామాంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిధులు

ఉప్పల్, మార్చి 13 : ఉప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ తెస్తామని ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి అన్నారు. పాఠశాల భవనం, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ. 2 కోట్ల నిధులు మంజూరు పత్రాన్ని కార్పొరేటర్ బుధవారం ప్రధానోపాధ్యాయుడికి అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమవంతు కృషి చేస్తున్నామని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి నిధులను అందజేసిన సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ నాగేందర్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, ఎలిజబెత్, అజిజ్, శ్రీనయ్య, నేతలు లక్ష్మణ్, రఘుపతిరెడ్డి, జగన్నాథ్, రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, ఆగంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సైదాబాద్, మార్చి 13 : కాలనీల్లో సమస్యలను పరిష్కరిస్తామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణా రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆస్మాన్‌ఘాడ్, ఎస్‌బీఎచ్ కాలనీ, వెంకటాద్రి కాలనీలో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనులు పూర్తి చేశామని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటామని.. సమస్యలుంటే తెలుపాలని కోరారు.

మహిళా మోర్చా నాయకులు సైదాబాద్ డివిజన్ ఎల్‌సీహెచ్ కాలనీలోని మహిళా భవన్‌లో బుధవారం నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో సైదాబాద్ కార్పొరేటర్ అరుణా రెడ్డి పాల్గొన్నారు.

- సైదాబాద్, మార్చి 13

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

మలక్‌పేట, మార్చి 13 : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహచర మంత్రి వర్గానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్ – రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి దోహదపడుతున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని ఆర్యవైశ్య మహాసభ తరపున తాను ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

వెంకటేశ్వర్లు గుప్తకు ఉత్తమ కార్యదర్శి ఎక్సలెంట్ అవార్డు

వెంకటేశ్వర్లు గుప్తకు అవార్డును అందజేస్తున్న లయన్స్ క్లబ్ నాయకులు

కందుకూరు. మార్చి 13: కందుకూరు లయన్స్ క్లబ్ కార్యదర్శి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్త ఎక్సలెంట్ అవార్డుకు ఎంపిక య్యారు. గీతాంజలి రిజియన్ కాన్ఫరెన్స్‌లో కందుకూరులో క్లబ్ కార్యదర్శి వెంకటేశ్వర్లు గుప్తకు ఉత్తమ కార్యదర్శి అవార్డును రిజియన్ చైర్మన్ సాదు ప్రభాకర్‌రెడ్డి, మాజీ గవర్నర్ గంగాపురం చెన్నకిషన్‌రెడ్డి, జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి, కాన్ఫరెన్స్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అందజేశారు. లయన్స్ క్లబ్‌కు బెస్ట్ మీల్స్, బ్లడ్ డొనేషన్, డయాబెటిక్ క్యాంప్ అవార్డులు వచ్చాయి అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అవార్డులను అందుకున్నారు. కార్యక్రమంలో కోశాధికారి రామన్‌బాబు, మాజీ అధ్యక్షులు తాల్ల అంజయ్య, బీఆర్. రాంరెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, గడ్డం దీపారెడ్డి, అమరేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి. నజీర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం.. జైలు

మాదన్నపేట, మార్చి 13 : పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి కోర్టు రెండురోజుల జైలు శిక్ష విధించింది. కంచన్‌బాగ్ సీఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయిబాబా మందిరం వద్ద 7న డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన రాజునాయక్‌ను ఆపి టెస్ట్‌లు చేస్తుండగా పోలీసులతో దురుసుగా ప్రవర్తించడమే కాక విధులకు ఆటంకం కలిగించాడు. ఎస్సై ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి సత్యనారాయణ నిందితుడికి రెండు రోజులు జైలుశిక్ష విధిస్తూ తీర్పువెళ్లడించడంతో జైలుకు తరలించామన్నారు.

జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవాలు

సుల్తాన్‌బజార్, మార్చి 13: కోవిడ్ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్‌లు చేసిన సేవలు మరువలేని వని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. బుధవారం కింగ్‌కోఠిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా దవాఖానలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎస్ మూర్తి ఆధ్వర్యం లో జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున్, ల్యాబ్‌టెక్నీషి యన్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం ఎస్ మూర్తి, టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు ఎంవీ నరసింహారెడ్డి, దవాఖాన సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ సాధన తదితరులు పాల్గొన్నా రు. ఈ సంధర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ల్యాబ్ టెక్నీషియన్లను సన్మానించారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన..

శంకుస్థాపన చేస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్

బోడుప్పల్, మార్చి 13: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నదని మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. నగర పరిధిలోని 10వ డివిజన్ వెస్ట్ బాలాజీహిల్స్ రూ. 21 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, స్థానిక కార్పొరేటర్ బొమ్మక్ సుగుణబాలయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి, నాయకులు బొమ్మక్‌బాలయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

గోల్నాక మార్కెట్‌లో ఆధార్ కేంద్రం



నల్లకుంట డివిజన్ గోల్నాక కూరగాయల మార్కెట్‌లోని ముంతాజ్ హైస్కూల్‌లో బుధవారం ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు అక్కడికి వచ్చి ఆధార్‌లో దొర్లిన తప్పులను సరిచేసుకున్నారు. వారం రోజులపాటు ఈ కేంద్రాన్ని కొనసాగిస్తునట్లు తెలిపారు.

- అంబర్‌పేట, మార్చి 13

లోక్‌సభ ఎన్నికలకు సహకరించండి

లోక్‌సభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అపర్ణ అన్నారు. అంబర్‌పేట సర్కిల్ కార్యాలయంలో ఆమె అన్ని రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈఆర్‌వో మారుతి దివాకర్, బీజేపీ నాయకులు ఏడెల్లి అజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు రామ్మోహన్‌రావు, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మార్చి 13

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక నిధులు ఖర్చుచేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని ధర్మపురికాలనీ, సాయిరాంనగర్ ప్రాంతాల్లో బుధవారం సీవరేజీ పైపులైన్ పనులను ఎమ్మెల్యే కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌తో కలిసి ప్రారంభించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, అధికారులు సంతోష్‌కుమార్, రజనీకాంత్‌రెడ్డి,సత్యనారాయణ, ఉపేందర్, నాయకులు పల్లె నర్సింగ్ రావు, కొండల్‌రెడ్డి, నరేశ్, మోహన్, కే. రవీందర్, మహేందర్, రాజ్‌కుమార్, పాపిరెడ్డి, శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

- ఉప్పల్, మార్చి 13

PUBLIC NOTICE

Dt:13-03-2024

General Public is hereby by informed that my Clients Dandu Raju, S/o. Dandu Prakash, Aged about 46 years, Occ: Business & Dandu Girija, W/o. Dandu Raju, Aged about 40 years, Occ: Housewife, Both are R/o. Plot No.265, H.No.11-13-1181/A/1, at Vasavi Colony Main Road, Beside TNR Apartment, Kothapet, Medchal-Malkajgiri District have entered into an Agreement of Sale Dated 07-03-2024 to purchase the constructed building with PTI No.1030204488 in Plot No.74, H.No.2-1-260, Southern Part, in Sy.No.137, admeasuring 300 Sq.Yards or 250.8 Sq.Mtrs., (Now on site 217 Sq.Yards is only exiting after road widening), Situated at Ward No.2 Main Road Facing, Nagole Village, Uppal Mandal, L.B.Nagar Municipality, Ranga Reddy District (Now Medchal-Malkajgiri District),Which is Bounded by North : Plot No.74 Northern Part, South : 30' Wide Road, East : Plot No.73, West : 150' Wide Road, from Smt.Pani Devi Choudhary, W/o: Babu Lal Choudhary, Aged 51 years, Occ: Housewife,R/o:Plot No.74, H.No.2-1-260,Road No.2, Mamthanagar Colony, Nagole Main Road, Medchal-Malkajgiri District, Telangana and paid a substantial sale consideration, As such the General Public is hereby cautioned that any person/persons having any claim, right or interest in the above said property shall Contact the Under-Signed within One Week from today with Relevant Documentary Evidence and if there will be no Claim, my Client will proceed further to Complete the deal and get execute the Registered Sale Deed either in his name or in the names nominated by him by paying the Balance Sale Consideration and no further Claim shall be entertained.

Sd/- S.SHASHIDHAR RAJU
MEKALA.D.SREEKANTH, ADVOCATES
O/o. Flat No.103, Ist Floor, City Center Complex, Above Bata Show Room, Margadarshi Colony, Kothapet, Hyderabad-102
(Cell No.9440597423)